ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య
www.suryaa.news



హైదరాబాద్
3-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 91

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## నేషనల్ హెరాల్డ్ కేసులకు

# భయపడేది లేదు


- సోనియా, రాహుల్‌లకు అండగా మనమంతా ఉన్నాం
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే మన అంతిమ లక్ష్యం
- పార్లమెంట్‌లో ఓట్ చోరీపై చర్చ రాకుండా కుట్రలు
- రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పదేళ్లు పాలించినా ఒక్క ఎయిర్‌పోర్ట్ రాలే
- అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు దూసుకెళ్తున్నాం
- పిసిసి సమావేశంలో సిఎం

కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు.

2లో

# ఖమ్మం జిల్లా అభివృద్ధిబాధ్యత నాది

## తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది ఇక్కడే




- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్ పేరుతో ఎర్త్ వర్సిటీ
- గ్రామాల్లో మంచి సర్పంచ్‌నే ఎన్నుకోండి
- మంత్రులతో కలిసి పనిచేసే వారినే ఆదరించండి
- కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ వర్సిటీకి సిఎం రేవంత్ శంకుస్థాపన

**కొత్తగూడెం,ప్రభాత సూర్య :** తెలంగాణ ఉద్యమానికి పునాది రాయి పడింది కూడా పాల్వలంచోలనే అని అన్నారు. రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్‌సింగ్ పేరుతో ఎర్త్ సైన్స్ వర్సిటీ ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్ రంగాలే ప్రపంచపటంలో తెలంగాణను నిలబెడుతున్నాయి.

ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్తగూడెంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ వర్సిటీని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. 60 ఏళ్ల స్వరాష్ట్ర కలను తీర్చింది ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్.. అందుకే దేశంలో ఉన్న ఏకైక ఎర్త్ సైన్స్ వర్సిటీకి ఆయన పేరు పెట్టామని తెలిపారు.



2లో

## మరింత దిగజారిన రూపాయి మారకం

రూ.90వద్ద కనిష్టాకి పడిపోయిన తీరు

నష్టాల బాటలో సాగిన సూచీలు

7లో

## పవన్ జీ క్షమాపణలు చెప్పండి

లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్

సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

7లో

## పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదిని మండిపడ్డ విపక్షం

దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్

అసవరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా

ఉభయసభల్లో చర్చకు పట్టు

గందరగోళం మధ్య లోక్‌సభ నేటికి వాయిదా

# హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన

నేటి నుంచి రెండ్రోజులు ఎనిమిది బృందాల పర్యటన

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** గ్రేటర్ పరిధిలోని రూ. 5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..



2లో



## బిల్లులు అడిగినందుకు సర్పంచులను జైలు పాలు చేసిన కాంగ్రెస్ సర్కారు

- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు
- గ్రామాల్లో పెండింగ్ బిల్లులు ఏవి మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజం.
- కాంగ్రెస్ పాలనలో పారిశుధ్యం పడకేసింది
- సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ లోకి వలసల వెల్లువ కాంగ్రెస్, బీఎస్పీ ఖాళీ.
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ను చిత్తు చిత్తుగా ఓడించాలి.

7లో

## కర్నాటకలో బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు

డికె ఇంటికి వచ్చి అల్పాహారం చేసిన సిద్దు

అధిష్టానం కోరుకుంటే డికె సిఎం అవుతారని కామెంట్

# త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు

అవసరమైతే మూడు షిఫ్టుల్లో పనులు చేయండి

అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు

వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి



**హైదరాబాద్,ప్రభాత సూర్య :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదిక వద్ద పనులు చురుకుగా సాగాలని, అవసరమైతే మూడు షిఫ్టుల్లో పనులు చేపట్టి పూర్తి చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

2లో



# కర్నాటకలో బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

బెంగళూరు,ప్రభాత సూర్య : కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతు న్నాయి. ఈ ఊహాగానాల వేళ బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారం వేళ రెండు రోజుల క్రితం సీఎం సిద్ధరామయ్య నివాసానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వెళ్లిన విషయం తెలిసిందే. తాజాగా ఇప్పుడు డీకే ఇంటికి సీఎం సిద్ధూ బ్రేక్‌ఫాస్ట్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన ఇంటికి వచ్చిన సీఎంకు డీకే ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. బ్రేక్‌ఫాస్ట్ మీట్‌లో పలు అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది కర్ణాటకలో సీఎం సీటుపై రగడ కొనసాగుతున్న వేళ.. మరోసారి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. మంగళవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాసానికి సీఎం సిద్ధరామయ్య వెళ్లారు. అనంతరం డీకే శివకుమార్‌కు సీఎం పదవిపై సిద్ధరామయ్య మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. అధిష్ఠానం ఎప్పుడు ఆదేశిస్తే.. అప్పుడే డీకే సీఎం అవుతారన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలే పార్టీ ప్రధాన లక్ష్యమని ఇరువురు నేతలు పేర్కొన్నారు. అల్పాహారం అనంతరం డీకేతో అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, రైతుల సమస్యలు సహా పలు ఇతర విషయాలపైనా చర్చించినట్లు సిద్ధరామయ్య తెలిపారు. ఈ విషయాల్లో చర్చలు జరపడానికి పార్టీ హైకమాండ్ పిలిస్తే తాము ఇద్దరం దిల్లీకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వంలోని నేతలంతా ఐక్యంగా ఉన్నామని.. రాష్ట్రాభివృద్ధి కోసం కలిసి పని చేస్తున్నామన్నారు. 2028 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. డిసెంబర్ 8న కాంగ్రెస్ ఎంపీల సమావేశం నిర్వహించడానికి ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇటీవల డీకే శివకుమార్ సిద్ధరామయ్య నివాసానికి వెళ్లి.. అల్పాహారం చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఇరువురు మీడియాతో మాట్లాడుతూ.. నాయకత్వ మార్పుపై కొద్ది రోజులుగా అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులకు భయపడేది లేదు

హైదరాబాద్, ప్రభాత సూర్య : ంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా టీపీసీసీ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు కీలక సందేశం పంపిస్తూ పలు రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాని మోదీ వైఖరి పై ఆయన తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తూ.. కాంగ్రెస్ నాయకత్వానికి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గాంధీని హత్య చేసిన పార్టీ బీజేపీ అని అన్నారు.. నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను వేధించడం మోదీ ప్రభుత్వ లక్ష్యపూర్వక చర్యే అని విమర్శించారు. ఓటు చోరీపై పార్లమెంట్‌లో చర్చ జరగకుండా విచ్చలవిడిగా కేసులు తెరపైకి తీసుకువచ్చారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ విలువలను కాపాడే బాధ్యత అందరిదినని, రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు మద్దతుగా నిలబడే తీర్మానం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్ధరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి




వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు. కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమల ను తరలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళు ్తన్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘా టించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక రాష్ట్ర పరిపాలన గురించి మాట్లాడుతూ.. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమ దిశగా ముందుకు తీసుకెళ్తున్నాం. కొత్త సర్పంచులు ఎన్నికయ్యే సందర్భంలో జిల్లా అధ్యక్ష పదవులు రావడం మీకు గొప్ప అవకాశం. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సులు వంటి సంక్షేమ పథకాలపై చర్చ పెట్టాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ.. కేసీఆర్ ఇచ్చిన చీరలు పనికిరావని ప్రజలు నిందించారు. కానీ, మనం నిజాయితీతో కోటి మందికి చీరలు ఇస్తున్నాం. ఏ ఆడబిడ్డ కూడా చీర దక్కకుండా ఉండకూడదని తెలిపారు. డిసెంబర్ నెలాఖరులోగా చీరలు అందజేయకపోతే అది జిల్లా కాంగ్రెస్ కమిటీల బాధ్యత అవుతుందని హెచ్చరించారు. అలాగే అభివృద్ధి ప్రణాళికలపై మాట్లాడుతూ.. నాచారం ప్రాంతంలోని పరిశ్రమలను పట్టణం వెలుపలకు మార్చాలని, ఇందుతో మధ్యతరగతి కుటుంబాలు భూములు కొనుగోలు చేయగలవని, పేదలకు అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

# హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): గ్రేటర్ పరిధిలోని రూ.5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్ఆర్ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నదని మండిపడ్డారు.ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్ని ప్రజల ముందు ఉంచనున్నారు. వీటితో పాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు, అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి.డిసెంబర్ 3, 4 తేదీల్లో హిల్ట్ పాలసీ స్కామ్‌పై నిజనిర్ధారణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా..క్లస్టర్-1లో సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలో మాజీమంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శించనున్నారు.క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నేతృత్వంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్-3లో శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి నేతృత్వంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుతో కూడిన బృందం మౌలాలి, కుషాయిగూడ పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తారు. క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానందతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు.క్లస్టర్-5లో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీ నవీన్ రావు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు.క్లస్టర్-6లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు.క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పటోళ్ల కార్తిక్ రెడ్డి.. కాటేదాన్, హయత్‌నగర్‌లో పర్యటిస్తారు. క్లస్టర్-8లో మాజీ మంత్రి మహ్మూద్ అలీ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎండీ సలీం, చందులాల్‌తో కూడిన బృందం బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తారు.

# మరింత దిగజారిన రూపాయి మారకం

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ,ప్రభాత సూర్య : రూపాయి విలువ మరింతగా దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ రూ.90 వద్ద రికార్డు కనిష్టానికి పడిపోవడం మదుపర్లను కలవరపెట్టింది. దీంతో సూచీలకు వరుసగా రెండో రోజు కూడా నష్టాలు తప్పలేదు. రోజంతా సూచీలు నష్టాల బాటలోనే సాగాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ.1, 171 కోట్ల విలువైన షేర్లను అమ్మేయడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. అలాగే ఆర్బీఐ వడ్డీ రేట్ల కోత ఇప్పట్లో ఉండదనే అంచనాలు, అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడం సూచీలను వెనక్కి లాగాయి. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి..గత సెషన్ ముగింపు (85, 6416)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 300 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ నష్టాలు మరింత పెరిగాయి. నెగిటివ్ వార్తల కారణంగా చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ భారీగా నష్టపోయింది. చివరకు సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85,

138 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 143 పాయింట్ల నష్టంతో 26, 032 వద్ద స్థిరపడింది. ÷న్సెక్స్‌లో ఆసియన్ పెయింట్స్, హిటాచీ ఎనర్జీ, మదర్సన్, వోడాఫోన్ ఐడియా, ÷-లగెన్‌మార్క్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఇండియన్ బ్యాంక్, నవుమా హెల్త్‌కేర్, ఎన్‌బీసీసీ, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, అదానీ ఎనర్జీ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 132 పాయింట్లు నష్టపోయింది. బ్యాంక్ నిఫ్టీ 407 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.87గా ఉంది.

# ఖమ్మం జిల్లా అభివృద్ధిబాధ్యత నాది



(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. భద్రాచలం రాముల వారి సాక్షిగా చెబుతున్నా.. అన్ని జిల్లాలతో పాటు ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత నాది. పాలనకు ఆయువుపట్టయిన శాఖలన్నీ ఖమ్మం జిల్లా మంత్రుల చేతుల్లోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం మీరంతా ఓట్లేసి గెలిపిస్తేనే.. ప్రజలకు మంచి పాలన అందిస్తున్నాం అన్నారు. మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు వస్తాయి. గ్రామాల్లో సర్పంచ్‌లు కూడా మంచోళ్లు ఉండాలి. మంత్రులతో కలిసి పనిచేసే మంచి సర్పంచి మీ ఊళ్లో లేకపోతే.. గ్రామాలు దెబ్బతింటాయని అన్నారు. రాజకీయ కక్షలు మాని పదేళ్లు అండగా నిలబడండి. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడదాం. సర్పంచ్ ఎన్నికల్లో మంత్రులు, తుమ్మల, భట్టి, పొంగులేటితో కలిసి గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించే వారిని ఎన్నుకోండని సీఎం విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కు కంచుకోట అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం కాంగ్రెస్ కు అండగా నిలబడిందన్నారు. 1969లో తెలంగాణ ఉద్యమానికి పునాదులు పడ్డవే పాల్వంచలోనేనని చెప్పారు. 60 ఏండ్లు ఉద్యమం నడవడానికి కారణం ఈ పాల్వంచనే అని చెప్పారు. కొత్తగూడెం థర్మల్ పవర్ ప్లాంట్ కోసం వేలాది ఎకరాలు భూమి ఇచ్చారని చెప్పారు. దేశంలో వ్యవసాయం అభివృద్ధికి కారణం కాంగ్రెస్ అన్నారు రేవంత్. నాగార్జున సాగర్,శ్రీశైలం, ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నెహ్రూ కట్టినవేనని తెలిపారు. ఈ పదేళ్లలో ఖమ్మం జిల్లాలోని ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. కృష్ణా,గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా తడవాలన్నారు. ఎడ్యుకేషన్ కు సంబంధించి ప్రతీ అవకాశాన్ని జిల్లాకు ఇస్తున్నామన్నారు. పదేండ్లు పాలించినోళ్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించే బాధ్యత తనదన్నారు. సర్కార్ ఏ సంక్షేమ పథకం మొదలు పెట్టినా..ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని.. సన్నబియ్యం,రేషన్ పంపిణీ ఈ జిల్లా నుంచే ప్రారంభించామన్నారు. మీ ఓటే ఆయుధంగా మారి ప్రజాపాలన అందిస్తుందన్నారు. మంచోడినే సర్పంచ్ గా ఎన్నుకోవాలని.. మందుకో..డబ్బుకో ఓటేస్తే ఊరు మునుగుతుందని సూచించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,ఎంపిలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా రజక సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుందాం: నడిమింటి శ్రీనివాస్

**ఎస్సీ ఎస్టీ బీసీల రాజ్యాధికార దిశగా అడుగులు వేద్దాం ఒంకటి లక్ష్మణ్ .. మన ఓటు మన సర్పంచ్ మన వాటా - కేతూరి శివన్న**



**మహబూబ్నగర్, డిసెంబర్ 02(ప్రభాత సూర్య):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రజక సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉన్న వారికి మన ఓటు మనమే వేసుకొని గెలిపించుకోవాలని జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో మెట్టుగడ్డ బీఈడీ కాలేజ్ గ్రౌండ్ లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న, జిల్లా యూత్ అధ్యక్షులు బుద్దారం శివకుమార్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశానికి జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్, బహుజన రాష్ట్ర నాయకులు ఒంకటి లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్లు మన సర్పంచ్ అభ్యర్థులకు మన ఓటు మనమే వేసుకొని మన అభ్యర్థులను గెలిపించుకొని రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని కోరారు.వివిధ రాజకీయ పార్టీల్లో పనిచేస్తున్న రజక సోదరులు సోదరిమనులు పోటీ చేస్తున్న గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లకు ధన్యవాదాలు. రాజకీయాలకు అతీతంగా గ్రామంలో సేవా కులాలుగా అందరి మన్ననలను పొందిన రజక సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాం. రాష్ట్రంలో ఉన్న అన్ని రజక సంఘాల నాయకులు సంఘటితమై పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతు ఇచ్చి వారి గెలుపుకు కృషి చేయవలసిందిగా మనవి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా సలహాదారులు మడివాల కృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, జిల్లా యూత్ కార్యదర్శి మనోహర్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మడెలయ్య నాగేష్, ఉపాధ్యక్షులు కొండాపూర్ నర్సిములు, కార్యవర్గ సభ్యులు తిరుపతయ్య, ఆంజనేయులు, రఘు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కృపతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి



**చౌటుప్పల్. డిసెంబర్ 02. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం లో మంగళవారం కంచరకుంట్ల వెంకట్ రెడ్డి గురుస్వామి 27వ శబరి యాత్ర, 65వ పుట్టినరోజు సందర్భంగా బొబ్బిళ్ల మురళి గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించారు. అనంతరం కంచరకుంట్ల వెంకట్ రెడ్డి-రమాదేవి దంపతులు అయ్యప్ప భక్తులకు తమ చేతుల మీదుగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా మత్స్య పారిశ్రామిక చైర్మన్ పాశం సంజయ్ బాబు, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వీ నరసింహ గౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ... మన చౌటుప్పల ప్రాంతంలో ఇంత పెద్ద అయ్యప్ప దేవాలయం నిర్మించుకోవడం మన ప్రాంత ప్రజలు చేసుకున్న పుణ్యమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి, గురుస్వాములుజి అంతటి రాముగౌడ్,దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు,సుక్క సుదర్శన్,పెద్దగోని రమేష్ గౌడ్,ఉస్కాగుల నాగరాజు గౌడ్,బోరేం రాజశేఖర్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ గౌడ్,తిరందాస్ జగన్నాథం,కుంటల శశికాంత్,పాశం కృష్ణ,దేప అనిల్,దొర్నాల పాండు,గుండెబోయిన అంజయ్య,పెంబర్ల గణేష్, పల్సం రాజేష్ గౌడ్,బద్దం మధుసూదన్ రెడ్డి, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి,బాలాగోని మల్లేశం గౌడ్, రాము, లక్ష్మణ్,దొడ్డి అఖిల్, జిట్ట శివకృష్ణ,ఇమ్మడి ఈశ్వర్,మంద విజయ్ రెడ్డి, తెజేశ్వర్,ఉప్పు దుర్గసాయి చెరుకుపల్లి కౌశిక్ రెడ్డి, జోగేరందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల ఫిర్యాదులు, సందేహాల నివృత్తికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు

హెల్ప్ డెస్క్ లను వినియోగించుకోవాలి.

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ప్రావీణ్య

కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 - 276155

హెల్ప్ డెస్క్ నెంబర్ 8125352721

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 02:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలఫిర్యాదులు,సందేహాలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 - 276155 , హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ 8125352721 లలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# బైకు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్....

**13 బైకులను స్వాధీనం చేసుకున్న మాదాపూర్ పోలీసులు....**





**మాదాపూర్ ప్రభాత సూర్య:** మేస్త్రి పని చేస్తున్న ముద్దమయిన కురుమయ్య అనే వ్యక్తి వచ్చే ఆదాయం సరిపోక, జల్సాలకు అలవాటు పడి తరుచుగా దొంగతనాలకు అలవాటు పడిన ముద్దమయిన కురుమయ్య అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఏసిపి శ్రీధర్ , మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్,డీ.ఐ. విజయ్ కుమార్ ల తో పాటు పలువురు సిబ్బందితో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లికి చెందిన ముద్దమయిన కురుమయ్య (37) ను ఈ నెల 2వ తేదీన మాదాపూర్ లో నీ వై ఎస్ ఆర్,అయ్యప్ప సొసైటీలో మాదాపూర్ పోలీసులు సాధారణ తనిఖీలు చేస్తుండగా కురుమయ్య అనుమానాస్పదంగా కనిపించడంతో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు పట్టుబడిన వ్యక్తిని విచారించగా అతను ఇప్పటి వరకు 13ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు అంగీకరించాడు. నిందితుడు ప్రధానంగా హ్యాండిల్ లాక్ చేయని ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేస్తూ, వాహనాలను దొంగిలించేవాడు. గతంలో కెపిహెచ్బి పోలీస్ స్టేషన్లో 1 కేసు, కూకట్పల్లి పోలీస్ స్టేషన్లో 1 కేసు, నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్లో1 కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.దీంతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి నిందితుడి వద్ద రూ.5.50ల విలువైన 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనాలను నిర్ణీత ప్రదేశాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలని పోలీసులు సూచించారు. పార్క్ చేసిన చోట వాహనాలకు తాళాలు తప్పని సరి వేయాలన్నారు. పార్కింగ్ స్థలాల్లో సీసీ టీవి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు తెలిపారు . అనంతరం ఏసిపి శ్రీధర్ మాదాపూర్ డీ.ఐ. విజయ్ కుమార్ తో పాటు ఎస్ఎచ్ఓ కృష్ణ మోహనన్ ను అభినందిస్తూ వారికి తగిన రివార్డులు అందిస్తామని తెలిపారు.

# ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలి..

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్02:** నేటి నుండి మూడవ విడత నామినేషన్ల ప్రక్రియ మొదలు కానున్నందున అందరు ఎన్నికల సంఘం ఆదేశాలు పాటించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.నర్సాపూర్, చిలిపి చెడు,కౌడిపల్లి, కొల్చారం, శివంపేట,వెల్దుర్తి, మాసాయి పేట,మండలాలలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.నేటి నుండి జరగబోవు మూడవ విడత నామినేషన్ల ప్రక్రియ లో బాగంగా కూల్చారం ఎంపిడిఓ కార్యాలయాన్ని మంగళ వారం కలెక్టర్ సందర్శించారు. ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు 07మండలాలకు సంబంధించిన 183 గ్రామ పంచాయతీలు,1528 వార్డులకు జరిగే మూడవ విడత నామినేషన్ల ప్రక్రియ కి సంబంధించి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నారని కలెక్టర్ అన్నారు.సాయంత్ర 5గంటలకు నామినేషన్ కేంద్రం గేటు మూసివేయాలని,నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థుల నుండి మాత్రమే నామినేషన్లు స్వీకరించాలని కలెక్టర్ సూచించారు.ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఎన్నికల నిర్వహణలో అలసత్వం వహించేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.నామినేషన్ కేంద్రం ముందు గ్రామపంచాయతీ లోని వార్డుల వారిగా పోటో ఓటర్ల జాబితా,రిజర్వేషన్ వివరాలను ప్రదర్శించాలని,అదేవిధంగా నామినేషన్ కేంద్రం నుంచి 100మీటర్ల దూరంలో గుంపులుగా ఎవరిని అనుమతించరాదని అన్నారు.నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల సంఘం జారీచేసిన నియమాలకు కట్టుబడి వ్యవహరించాలని సూచించారు.నామినేషన్ల స్వీకరణ,నామినేషన్ల పరిశీలన,అభ్యర్థుల ప్రకటన గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపిడిఓ రిటర్నింగ్ అధికారులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**జూబ్లీహిల్స్ నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే గా ఎన్నికైన నవీన్ యాదవ్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోరా?డే ను మంగళవారం శేరిలింగంపల్లి సర్కిల్ ఆఫీసు లో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను శాలువాతో సత్కరించి అభినందన లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు లవ కుమార్, ఐ ఎన్ టి సి శేర్లింగంపల్లి జోన్ నాయకులు అజారుద్దీన్ నాయక్,యాదయ్య, సంతోష్,పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 3 నుండి మూడవ విడత నామినేషన్ల స్వీకరణ

**అన్ని ఏర్పాట్లు పూర్తి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 02 :** గ్రామ పంచాయతీ మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండవ విడతలలో 17 మండలాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల షెడ్యూల్ ను అనుసరిస్తూ సజావుగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నెల3 నుండి 5వ తేదీ వరకు మూడవ విడతగా కల్హేర్, కంగ్టి ,మనూరు, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాల పరిధిలోని 234 గ్రామ పంచాయతీలు,1960 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించడం జరుగు తుందన్నారు. ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చునితెలిపారు.డిసెంబర్ 05 చివరి తేదీ అని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా అన్ని వర్గాల వారు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఉమ్మడి మెదక్ జిల్లాలో స్టాఫ్ బాల్ ఎంపికలు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ 2:** ఉమ్మడి మెదక్ జిల్లాలో స్కూల్ గేమ్స్ జూనియర్ కాలేజెస్ ఆధ్వర్యంలో బాల బాలికల విభాగంలో స్టాఫ్ బాల్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టీటీడబ్ల్యూఆర్జె ఈ బాయ్స్ నర్సాపూర్ మెదక్ జిల్లాలో తేదీ 3. 12.2025 నాడు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా, సిద్దిపేట్, సంగారెడ్డి ఎస్ క్యూ ఎఫ్ సెక్రటరీస్ గణపతి, సామయ్య, డిఐఈఓ గోవింద్ రాజ్, రవీందర్ రెడ్డి,మాదిమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. అసక్తి ఉన్నవారు ఉదయం 9 గంటల వరకు హాజరు కాగలరని తెలిపారు. ఎస్ ఎస్ సి మెమో, బోనఫైడ్, బర్త్డే సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ ప్రూఫ్ తీసుకురావాలని కోరారు. వివరాల కోసం క్రింది నెంబర్ ని సంప్రదించవలసిందిగా తెలిపారు. 9440686408,9912572216

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకి ఉచితంగా డిక్షనరీల పంపిణీ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ శేరిలింగంపల్లి వారి ఆధ్వర్యంలో పాస్ట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ జి.బాబురావు సహకారంతో విద్యార్థులకు ఉచిత డిక్షనరీల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని డిక్షనరీలు పంపిణి చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్, లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ కింగ్స్ ప్రెసిడెంట్ రాగం నాగేందర్ యాదవ్, లయన్స్ క్లబ్ 320డి గవర్నర్ అమర్ నాథ్ రావు ఈ సందర్బంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ... విద్యార్థులు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు ఉంటుందని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదివినప్పుడే ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. విద్య అనేది సామాజిక స్థిరత్వాన్ని ప్రోత్సహించే ఒక శక్తివంతమైన మార్గమని ఉన్నత విద్యతో దేశాభివృద్ధికి తోడ్పడవచ్చుని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, వారి భవిష్యత్తుకు తోడ్పడటానికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అందులో భాగంగా ఉపాధ్యాయుల కోరిక మేరకు తక్షణమే రూ. 1లక్ష రూపాయలతో సీసీ కెమెరాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధికి ఇంకా ఏవైనా పనులు కానీ సమస్యలు కానీ ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ శేరిలింగంపల్లి లయన్స్ క్లబ్ 320డి గవర్నర్ అమర్ నాథ్ రావు, విజయలక్ష్మి, ప్రవీణ్, డి లక్ష్మినారాయణ గౌడ్, అశోక్ గౌడ్, జనార్దన్ రెడ్డి, సుధీర్, నర్సింలు, కరుణాకర్, రీజియన్ చైర్మెన్ రమణ, రంగారెడ్డి పి ఆర్ టి యు అధ్యక్షులు మహేందర్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, ఉదయకుమారి, కర్ణ, లక్ష్మి, వీరేశం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్‌లో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుడు చల్లగుల్ల వినయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ గ్రేస్ ఓల్డ్ ఏజ్ హెూమ్ వద్ద ప్రత్యేకమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.మానవ సేవయే మాధవ సేవ" అనే మహెూన్నత స్ఫూర్తితో ఈ కార్యక్రమం ద్వారా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అనాథ పిల్లలకు భోజన వితరణ అందించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి, స్వీట్స్ పంపిణీ చేయడం ద్వారా వినయ్ పుట్టినరోజు వేడుకను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ.. సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అనాథల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ఇంతకుముందు కూడా ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్టినరోజు సందర్భాలను సేవా కార్యక్రమాలుగా మార్చి, పేదలకు ఉచిత అన్నదాన సేవను అందిస్తున్నామని పేర్కొన్నారు.మానవతా విలువలను విస్తరించడం ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని,అలాగే యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక మందికి ఉచిత సేవలు అందించి ప్రజల మన్ననలు పొందుతున్నామని తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో ఉదయ్ కిరణ్, వంశీ, గొకినేపల్లి రమేష్, వినోద్, కామినేని వాసు, సతీష్, సాయి నిఖిల్, వినయ్, భార్గవ్ తదితర సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





# హన్మాపురం సర్పంచ్‌గా దయ్యాల లక్ష్మిని గెలిపించండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కొండమడుగు నర్సింహ్మా





**భువనగిరి, డిసెంబర్ 02( ప్రభాత సూర్య ):** హన్మాపురం సర్పంచ్ గా దయ్యాల లక్ష్మి గారిని ప్రజలందరూ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని హన్మాపురం గ్రామంలో ప్రజలందరి మద్దతుతో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దయ్యాల లక్ష్మి, వార్డు సభ్యులుగా ఎర్రబోయిన జ్ఞానేశ్వర్, బండి మంజుల, మోత్కూర్ జహంగీర్, మూడుగుల మహేష్, గుంజ రమేష్, మోటె ఎల్లయ్య, కుసుమ భాగ్య, ఎర్రబోయిన లక్ష్మి, తుమ్మేటి కొండలు అనంతరం క్లస్టర్ కేంద్రంలో నామినేషన్లు వేసినారు. అంతకుముందు హనుమాపురం గ్రామంలో భారీ ప్రదర్శన చేసి సభా కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ దయ్యాల లక్ష్మి గ్రామ ఎంపీటీసీగా పని చేసిన కాలంలో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషించిందని అన్నారు. భువనగిరి మండలంలో ఉత్తమ ఎంపీటీసీగా అవార్డు కూడా అందుకుందని, ఆదర్శవంతమైన ఎంపిటిసి సభ్యురాలుగా పని చేసిందని తెలిపారు. గ్రామంలో వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ కార్మికులు, రైతులు, వృత్తిదారులు,అసంఘటిత కార్మికులు, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం నిర్వహిస్తున్న ప్రజా ఉద్యమాలలో దయ్యాల లక్ష్మి ముందుండి పని చేస్తుందని తెలిపారు. గ్రామం అన్ని రంగాలలో సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే గ్రామం పైన సమగ్రమైన అవగాహన కలిగిన ప్రజా నాయకురాలు దయ్యాల లక్ష్మిని సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని, వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే వార్డు సభ్యులను కూడా ప్రజలు గెలిపించాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ, సర్పంచ్ అభ్యర్థి దయ్యాల లక్ష్మి , వార్డు మెంబర్స్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఎర్రబోయిన రమేష్, రాగాల రాజేశ్వర్, గోదారి బాల్ రెడ్డి, శివరాత్రి దుర్గయ్య, రాగాల సత్తెమ్మ, కోట అంజమ్మ, ఎర్రబొయిన రాజు, కంచికట్ల లక్ష్మయ్య, గాదే రమేష్, కుసుమ అంజయ్య, కసరబోయిన వెంకటయ్య, బండారి బాల్ నరసింహ, ముసుగులో బంగారి తదితరులు పాల్గొన్నారు.



## గ్లోబల్ సమ్మిట్ వేదికను పరిశీలించిన బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర



**గండిపేట, సూర్య ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లాలో నిర్వహించబోయే గ్లోబల్ సమ్మిట్ వేదికను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పరిశీలించారు. ఈ మేరకు స్థానికంగా ఫ్యూచర్ సిటీని సందర్శించి ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ బి.శరత్ చంద్ర మాట్లాడుతూ.. ఈ నెల 8, 9 వ తేదీల్లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ సమావేశ ప్రాంగణాన్ని పరిశీలించామన్నారు. సిబ్బందితో అవసరమగు పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి, ఆమన్ గల్ మున్సిపల్ కమీషనర్ ఎం.శంకర్, వెంకట్ రెడ్డి, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## మైలార్ దేవ్ పల్లి ప్రేమావతిపేటలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట, : సూర్య ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారానికి శాశ్వత ప్రతిపాదికన చొరవ తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రేమావతిపేట చౌరస్తాలో పురాతన బాలబడి వద్ద అభివృద్ధి పనులలో భాగంగా నూతన కమిటీ హాల్ కోసం అదే విధంగా ప్రేమావతి పేట్ నూతన రజక సంఘం కమ్యూనిటీ హాల్ కోసం రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి అధికారులు పార్టీ నాయకులతో కలిసి కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బాలబడి వద్ద రేపటినుంచి నూతన కమిటీ హాల్ పనులు ప్రారంభం అవుతాయని కాలనీవాసులకు తెలిపారు. అదే విధంగా రజక సంఘం కమ్యూనిటీ హాల్ కు సంబంధించి విలువైన త్వరగా ప్రణాళికలు సిద్ధం చేసి వీలు అయినంత త్వరగా పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కు కాలనీవాసులు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, సురేష్ ముదిరాజ్, రఘు ముదిరాజ్, ఈ.రవి చక్రధర్, జగన్ కృష్ణ, తలారి చిన్న, బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్, ఎన్ను శంకర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఏఈ నర్సింహ మూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్ అదే విధంగా రజక సంఘం కమిటీ సభ్యులు, ప్రేమవతి పేట్ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# జీపీవోఓఏటీజీ ఖమ్మం జిల్లా కమిటీ ఏకగ్రీవం

### జీపీవోలు ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలి.. టీజీటీ ఏ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్

### జీపీవోల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ ఏర్పాటు

### టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తూమాటి శ్రీనివాస్

### జీపీవోఓఏటీజీ జిల్లా అధ్యక్షులుగా చీమల నాగేంద్ర బాబు మహిళా విభాగం అధ్యక్షులుగా పడిగా హైమావతి ఎన్నిక





**ఖమ్మం( సూర్య ప్రతినిధి):** తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి లచ్చిరెడ్డి కో కన్వీనర్ కే రామకృష్ణ తెలంగాణ గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు సూచనల మేరకు గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఖమ్మంలో ఘనంగా జరిగింది. టి జి టి ఏ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోట రవికుమార్ టిజిటిఏ తెలంగాణ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తోమాటి శ్రీనివాస్ టిజిఆర్ ఎస్ఏ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఖమ్మంలోని హెూటల్లో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టిజిటిఏ బాధ్యులు కోట రవికుమార్ తోమాటి శ్రీనివాస్ టిజిఆర్ఎస్ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి మాట్లాడుతూ గ్రామ పాలన అధికారులు ప్రజా ప్రభుత్వం ఆశయాన్ని నెరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తేనే క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించే బాధ్యత గ్రామపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తీసుకుంటుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం అవుతున్న పరిస్థితి నుంచి ప్రభుత్వ సహకారంతో రెవెన్యూ వ్యవస్థను టి జి ఈ జెఏసి చైర్మన్ వి లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పునర్నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు మేలు జరగాలంటే సంబంధిత అసోసియేషన్ నాయకుడి పాత్ర అత్యంత కీలకం అన్నారు. నాయకులకు పోరాట పటిమ ఉండాలన్నారు. గతంలో రెవెన్యూ వ్యవస్థ చెల్లా చెదురవ్వడాని అనేక కారణాలు ఉండవచ్చు కానీ ఇకముందు రెవెన్యూ వ్యవస్థను కాపాడుకునేందుకు మనందరం సంఘటితం కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐక్యంగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. మనందరం ఏకమై మన సమస్యలు పరిష్కరించుకుంటూనే ప్రభుత్వానికి మంచి పేరు



తీసుకువచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖలో నియమకమైన జీపీవోలు అంకిత భావంతో పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు సూచించారు. జీపీవోలపై ప్రభుత్వం పెట్టిన గురుతర బాధ్యతను అనునిత్యం గుర్తించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ రైతాంగానికి ప్రజలకు మెరుగైన సేవలను క్షేత్రస్థాయిలోనే అందించాలనే సంకల్పంతో పాటు గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం పునర్నిర్మాణంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంపూర్ణ సహకారం భూ భారతి చట్టం అమలుతో జీపీవో వ్యవస్థ ఏర్పాటు సాధ్యమైందన్నారు. జీపీవోల సమస్యలను నాకు వదిలేసి ప్రజల సమస్యల పరిష్కారం బాధ్యత ను జీపీవోలు స్వీకరించాలన్నారు. జీపీవోఓఏటీజీ జిల్లా అధ్యక్షులుగా చీమల నాగేంద్ర బాబు మహిళా విభాగం అధ్యక్షులుగా పడిగా హైమావతి ఎన్నిక. గ్రామ పాలనా ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లచ్చి రెడ్డి మరియు సలహాదారు రామకృష్ణ ఆదేశాల మేరకు, రాష్ట్ర అద్యక్షులు గరికె ఉపేందర్ రావు పిలుపు మేరకు ఖమ్మం జిల్లా గ్రామ పాలనా ఆఫీసర్స్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి రాచకొండ నాగలక్ష్మి. గౌరవ అధ్యక్షులు షేక్ జానిమియా. జిల్లా అధ్యక్షులు గా చీమల నాగేంద్ర బాబు(ఖమ్మం రూరల్ )జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గా మందేరుకల కోటేశ్వర రావు (ఖమ్మం రూరల్)ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బాలమురళి కృష్ణ (ఖమ్మం అర్బన్ ) కోశాధికారి వజ్జ రామారావు( కొణిజర్ల ) అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ చల్లా శ్రీనివాస రావు ( ఏనుకూరు )మక్కాల శ్రీనివాసరావు (కొణిజర్ల )ఉపాధ్యక్షులు

బానోత్ రామచందర్ రావు ( కొణిజర్ల )టీయంయం కిశోర్ (కొణిజర్ల ) మల్లెంపాటి వెంకటేశ్వర్లు (చింతకాని )కోట నరేష్ (బోనకల్ )మహిళా అధ్యక్షురాలు పడిగా హైమవతి (కొణిజర్ల ) బానోత్ జమ్మ (తిరుమలాయపాలెం) మహిళా ఉపాధ్యక్షురాలు. అంకోలు శ్రీలక్ష్మి (ఖమ్మం అర్బన్ )తాటి ఇందిర (కూసుమంచి )కుంజ రాధా రుక్మిణి ( వేంసూర్ ) శ్రీవాణి ( కామేపల్లి )బానోత్ స్వప్న (తల్లాడ )సహాయ కార్యదర్శి ఆది నారాయణ (ముదిగొండ )దన్నూరి బాలరాజు (నేలకొండపల్లి ) లకావత్ బంపర్ ( సింగరేణి)బానోత్ వస్రామ్ (కూసుమంచి )గా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పద్ధం వెంగళరావు (సత్తుపల్లి ) బానోత్ ప్రసాద్ (రఘునాథపాలెం) గూగులోతు బాలాజీ (కూసుమంచి )రాగం కొండల రావు ( ఖమ్మం రూరల్ )అవులూరి నాగార్జున రెడ్డి ( ఎర్రుపాలెం )ప్రచార కార్యదర్శి షేక్ హైమద్ ( ఖమ్మం అర్బన్ ) బాదావత్ సురేష్ ( రఘునాథపాలెం ) మోదుగు రవీంద్ర (మధిర )బొల్లేపోగు విజేత ( ముదిగొండ )బంక భాస్కర్ రావు (వైరా ) సంస్కృతిక కార్యదర్శి : గోపోజు రాజారత్నం ( రఘునాథపాలెం) ఆర్ వెంకటేశ్వర్లు ( సింగరేణి )ఈసీ మెంబర్స్ గా రెంటాల బిక్షం (తిరుమలాయపాలెం ) వరస నరసింహారావు ( కల్లూరు )గుండమాల రవీందర్ రావు ( పెనుబల్లి ) జగన్నాధం భాస్కర్ రావు ( సింగరేణి )బరిగెల లాలయ్య (కామేపల్లి )వాంకుడోత్ రమేష్ (తల్లాడ )కురసం అనంతమ్మ (ఏనుకూరు ) కనకం భూపతి రావు (తిరుమలాయపాలెం ) తదితరులకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిపిఓలు పాల్గొన్నారు.

## అనాసాగరం సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా దామాల నాగరాజు నామినేషన్ దాఖలు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా దామాల నాగరాజు నిన్న నామినేషన్ దాఖలు చేశారు. ఉన్నత విద్యావంతుడు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న నాగరాజ్ ప్రస్తుతం ప్రైవేటు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నార. దామాల నాగరాజు అనాసాగరం గ్రామాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంగా బరిలో దిగారు. ఒక్క అవకాశం ఇస్తే అనాసాగరం గ్రామ రూపురేఖలు మార్చేస్తానని ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరుకుంటున్నారు. గ్రామ ప్రజలందరికీ ఉచిత మినరల్ వాటర్ గ్రామంలో ప్రతి రోడ్డు సిసి రోడ్డు గా మారుస్తానని ఖమ్మం-కోదాడ హవే బౌద్ధ స్థూపం నుండి అనాసాగరం గ్రామం వరకు డబల్ రోడ్డు నిర్మాణం కొరకు కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా శరత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక నాయకులు




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 02 (ప్రభాత సూర్య):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ నాయకుడు తుమ్మేటి శరత్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక నాయకులు కేక్ కట్ చేపించి, శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీ మహాగణపతి దేవాలయం వద్ద మేడి చెట్టును నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బోట్ల తిరుపతి, సందీప్, గణపతి రావు, ధర్మోల్ బాల కృష్ణ, ఈశ్వర్, రమేష్, విజయభాస్కర్ రెడ్డి, రాంపుల్లారెడ్డి, ప్రసాద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించిన యూత్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ కుమార్



**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 02( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో అయ్యప్ప దేవాలయం లో అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్ . నా కూతురు జస్వీక పుట్టినరోజు సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించాము. ఈ సందర్భంగా అన్న సంతర్పణ దాతలు కిరణ్ కుమార్ మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ నిర్వహించడం వారి పూర్వ జన్మ సుకృతం అని వారి అదృష్టంగా భావించారు.. వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలి అని అయురూ ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు,శివదీక్ష మాలదారులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సన్నిధానం గురుస్వామి తదితరులు పాల్గొన్నారు




## ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**గుంతకల్లు, డిసెంబర్ 02( ప్రభాత సూర్య ):** కోరిన కోర్కెలు తీర్చే భక్తుల ఇల వేల్పుగా విరాజిల్లు తున్న ముత్యాలమ్మ తల్లికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగా రాజు వేకువ జామున అమ్మవారిని ప్రత్యేక ఆలంకరణ చేశారు. పలు గ్రామాల నుంచి భక్తు లు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వా మివారిని దర్శించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు స్వామివారికి మొక్కులు నెరవేర్చారు.

# లక్ష్మీగూడలో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

### నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి





**గండిపేట, : సూర్య ప్రతినిధి:** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని లక్ష్మీగూడలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చొరవ చూపడం జరుగుతుందని నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ లక్ష్మీగూడ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఎన్నో రోజులుగా సంఘం సభ్యులు విజ్ఞప్తి శాఖ గ్రౌండ్ లో నూతన కమిటీ హాల్ కోసం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. త్వరితగతిన నూతన పనుల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. వీలు అయినంత త్వరగా పనులు ప్రారంభం అయ్యే విధంగా అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్. బీ.రఘు సాగర్, ఎన్.శంకర్, అడికే సత్యనారాయణ, ఆడికే మహేందర్, గోవింద్ సాగర్, ఎన్. అశోక్, ఏ.భాస్కర్, బీ.కిరణ్ సాగర్, ఎం.ప్రభాకర్, జీ.శ్రీనివాస్, అడికే సంతోష్, జీ.విక్కీ గౌడ్, అడికే శివశంకర్, అడిగే అరుణ్, టి. పృథ్వీరాజ్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ నర్సింగ్‌రావుకు అండగా ఉంటాం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట : సూర్య ప్రతినిధి:** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంషాబాద్ వీ6, వెలుగు రిపోర్టర్ మంచర్ల నర్సింగ్‌రావుకు అండగా ఉంటామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హార్ట్ ఎటాక్‌తో పాటు మరికొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఆయన శంషాబాద్‌లోని లిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మానవతా దృక్పథంతో ఆపదలో ఉన్న రిపోర్టర్ నర్సింగ్‌రావు వైద్య ఖర్చుల కోసం 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్లతో ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకోని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పరామర్శించిన వారిలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో సమస్యల పరిష్కారానికి చర్యలు

### నాయకులు గోకరి సురేష్ గౌడ్



**గండిపేట, : సూర్య ప్రతినిధి:** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కరానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాయకులు గోకరి సురేష్ గౌడ్ అన్నారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ సాయి ద్వారకామై కాలనీలో త్రీఫేస్ కరెంటు విషయంలో ఏఈ మల్లేష్ రాజ్ తో కలిసి పర్యటించారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఏఈ స్పందించి వెంటనే త్రీఫేస్ లైన్లు వేయిస్తానని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా గోకరి సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఏ సమస్యను ఎదుర్కొన్నా తన దృష్టికి తేవాలని, పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో లైన్ మాన్ నరేందర్, నాయకులు ప్రవీణ్ గౌడ్, ఓంకార్ రమేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# హిల్ట్ పాలసీతో భూములకు టెండర్

### అనుయాయులకు కట్టబెట్టే కుట్రలు

### మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ విమర్శలు

**హైదరాబాద్,సూర్య ప్రతినిధి:** దాదాపు 10 వేల ఎకరాల ప్రభుత్వ భూములను కారు చౌకగా కట్టబెట్టేందుకే హిల్ట్ పాలసీ తీసుకొచ్చారని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ఆరోపించారు. కేవలం 45 రోజుల్లో ఈ పక్రియ పూర్తి చేసి డబ్బులు దండుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బండ ప్రకాశ్ మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పరిశ్రమల స్థాపనకు టీఎస్ఐపాస్ తెచ్చి 15 రోజుల్లోనే అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుందని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భూ దందా కోసమే హిల్ట్ పాలసీని తీసుకొచ్చిందని ఆరోపించారు. పరిశ్రమలకు భూములు ఇచ్చేటప్పుడే కాదు.. అమ్మేటప్పుడు కూడా ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. పర్యావరణవేత్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. సోషల్ ఇంపాక్ట్ స్టడీస్ చేయాలనన్నారు. లీజు భూములకు హిల్ట్ పాలసీ వర్తించదని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని బండ ప్రకాశ్ తెలిపారు. మరి జీవోలో మాత్రం 9 వేల ఎకరాలకు పైనే ఎలా ప్రస్తావించారని అడిగారు. బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి జీవోలు ఎపుడూ ఇవ్వలేదని.. పారదర్శకమైన విధానం అమలు చేశామని స్పష్టం చేశారు. వ్యవసాయరంగంతో పాటు పరిశ్రమలు నడిపేలా చూడటం ప్రభుత్వ బాధ్యతని అన్నారు. పరిశ్రమలు లేకపోతే ఉపాధి ఎట్ల అని ఆయన ప్రశ్నించారు. పరిశ్రమలు స్థాపించే అవకాశం పారిశ్రామికవేత్తలకు కల్పించాలని సూచించారు. బిడ్డింగ్ ద్వారా ఉపయోగంలో లేని పరిశ్రమల భూములను అమ్మాలని.. చాలా రాష్ట్రాల్లో ఈ పద్ధతి అమలు అవుతోందని తెలిపారు. హిల్ట్ పాలసీ రావడం వెనుక వేల కోట్ల రహస్య ఒప్పందాలు ఉన్నాయని బండ ప్రకాశ్ ఆరోపించారు. ఫ్యూచర్ సిటీ లో ఉపాధి కల్పించే పరిశ్రమలు రావడం లేదని తెలిపారు. ఫిలిం యూనిట్లపై ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు తప్ప మానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ రావడం లేదని అన్నారు. టీఎస్ఐపాస్ ద్వారా కొత్తగా ఎన్నో పరిశ్రమలు తెచ్చి పదేళ్ల కేసీఆర్ పాలనలో 18 లక్షల మందికి ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. హిల్ట్ పాలసీ రద్దు చేసి పారిశ్రామిక భూములు వేలం వేయాలని డిమాండ్ చేశారు. హిల్ట్ కు వ్యతిరేకంగా మా పోరాటాన్ని ఢిల్లీ దాకా తీసుకెళతామని స్పష్టం చేశారు. ప్రభావిత ప్రాంతాల పర్యటనకు 8 నిజనిర్ధారణ బృందాలను పార్టీ నియమించిందని తెలిపారు. కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ మంత్రులు ఈ బృందాలకు నేతృత్వం వహించి వేర్వేరు క్లస్టర్లలో పర్యటిస్తారని పేర్కొన్నారు. 8 క్లస్టర్లలో మా నేతల బృందం రేపు, ఎల్లుండి పర్యటించి నిజాలు నిర్ధారించడంతో పాటు భూముల ధరలు నిర్ధారిస్తుందని తెలిపారు. బీజేపీ నేతలు కూడా ఆలస్యంగానైనా హిల్ట్ పై మేల్కొన్నందుకు సంతోషమన్నారు. 5 లక్షల కోట్ల రూపాయల భూకుంభకోణంపై గవర్నర్ కూడా స్పందించాలన్నారు. పర్యావరణవేత్తలు కూడా స్పందించాలని.. మా నిజనిర్ధారణ బృందాల పర్యటనల్లో ప్రజలు స్వచ్ఛంధంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిలువు దోపిడీని అరికట్టి తీరుతామని స్పష్టం చేశారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎన్నికలవేళ గ్రూప్ అడ్మిన్.... తస్మాత్ జాగ్రత్త
- రెచ్చగొట్టొద్దు... సంయమనం కోల్పోవద్దు...
- గ్రూప్ అడ్మిన్ లు బీ కేర్ ఫుల్...
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసుల హెచ్చరిక....
- ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి- ఎస్ఐ- జగన్

**సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 02(ప్రభాత సూర్య):** సోషల్ మీడియా, ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్ వంటివి ప్రతి ఒక్కరికి పనికి వచ్చే సామాజిక మాధ్యమం అయినా.. ప్రస్తుత కాలంలో అది చాలా దుర్వినియోగం అవుతుంది. కొంతమంది తెలిసో తెలియకో సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ, ఇతరుల మనోభావాలను కించపరుస్తూ, తప్పుడు పోస్టులను పెడుతూ, లేనిపోని వదంతులను వ్యాప్తి చేస్తున్న వ్యాఖ్యలు సామాన్యులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. అనంతరం పోస్టులు పెట్టిన వారి జీవితాలను జైలు పాలు చేస్తున్నాయి. ఇక ఇలాంటి వారికి చెక్ పెట్టడానికి ఎన్నికలు సమీపిస్తున్న వేళ పోలీసులు నడుం బిగించారు. చేతిలో ఫోన్ ఉంది కదా అని సామాజిక మాధ్యమాలలో అనుచిత వ్యాఖ్యలు చేశారా? ఎవరో పెట్టిన పోస్ట్ మీకు నచ్చలేదన్న కారణంతో మీరు స్పందిస్తూ కాస్త కఠినంగా వారి మనోభావాలను కించపరుస్తూ కామెంట్లు చేస్తూ వ్యతిరేకించారా? అయితే పోలీసుల కేసులో ఇరుక్కున్నట్లే.... సామాజిక మాధ్యమాలలో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పెట్టిన పోస్టుల వల్ల అక్కడక్కడ కొంతమందిపై కేసులు నమోదు అవుతున్న విషయాన్ని మనము చూస్తూనే ఉన్నాం... అయితే ఇక మీదట స్థానిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఇతరులు పెట్టిన పోస్టుల కింద కామెంట్లు పెట్టే వారి పైన కూడా పోలీసులు నిఘా పెట్టనున్నారు. ఐటీ చట్టం తో పాటు, ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందువల్ల వాట్సప్ గ్రూపులు నిర్వహిస్తున్న వారు ఆచితూచి వ్యవహరిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు తెలియజేస్తున్నారు.

**గ్రూప్ అడ్మిన్ బీ కేర్ ఫుల్...**

ఏ గ్రూపులలో నైనా సరే వదంతులు గాని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా, రెచ్చగొట్టేలా, హింసను ప్రేరేపించేలా ఎవరైనా తప్పుడు కామెంట్లు చేస్తే గ్రూపు అడ్మిన్లు తగు జాగ్రత్త తీసుకొని వెంటనే అప్రమత్తమై వాటిని వెంటనే డిలీట్ చేయటంతో పాటు, అటువంటి వారిని గ్రూప్ నుంచి తొలగించడం మంచిదని పోలీసులు గ్రూప్ అడ్మిన్ లకు సూచిస్తున్నారు. లేకపోతే గ్రూప్ అడ్మిన్ లను బాధ్యులను చేస్తూ కఠిన



చర్యలు తీసుకోబడతాయని పోలీసులు హెచ్చరిస్తున్నారు. వాట్సప్, ఫేస్బుక్ గ్రూపులలో గ్రూపులోని సభ్యులు ఏది పడితే అది అవగాహన లేకుండా పెట్టే కామెంట్ల పట్ల గ్రూప్ అడ్మిన్ తగు జాగ్రత్త తీసుకోవాలి. క్షణికావేశంలో అసభ్యకరమైన పోస్టులు పెడుతూ మీ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఒక్కొక్కసారి గ్రూప్ సభ్యులు పెట్టిన పోస్టులకు గ్రూప్ అడ్మిన్ కూడా బాధ్యత వహించవలసి ఉంటుందని



తెలుపుతున్నారు. ఒకవేళ అవి వదంతులు అయితే, తప్పుడు ప్రచారాలు అయితే, ఇతర వ్యక్తుల మనోభావాలను కించపరిచే పోస్టులు అయితే అటువంటి వాటి వల్ల వారికి ఏం జరిగినా చట్టరీత్యా శిక్షార్హులవు త్తరని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

**కామెంట్ల విషయంలో అప్రమత్తత అవసరం....**

ముఖ్యంగా ఉన్నత చదువులు చదివి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారు, విదేశాలకు వెళ్లాలని పాస్ పోర్టులకు దరఖాస్తు చేసుకునేవారు, విద్యార్థులు,యువత ఇలా ఎవరైనా సరే కామెంట్ల విషయంలో అప్రమత్తత అవసరమని పోలీసులు తెలుపుతున్నారు. కామెంట్లు చేసేటప్పుడు ఆచితూచి వ్యవహరించడం వారికి మంచిదని సూచిస్తున్నారు.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు:ఎస్ ఐ

ప్రజలు సైతం సామాజిక మద్యమాల్లో వచ్చే కామెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ప్రతి దానికి స్పందించకపోవడం మంచిది. వాస్తవ అవాస్తవాలను తెలుసుకున్న తర్వాతనే స్పందించాలి. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ నియమావళి అమలులో ఉన్నందువల్ల సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే రాజకీయ ప్రసంగాలను, ఇతరులను కించపరిచే వ్యాఖ్యలను, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా పోస్టులు పెట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. వివిధ సామాజిక మాధ్యమాలలో నమోదవుతున్న పోస్టులను సైబర్ క్రైమ్ టీం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూనే ఉంటుందని గుర్తుంచుకోవాలి. సామాజిక మాధ్యమాలపై నిరంతరం సైబర్ పెట్రోలింగ్ జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ ముగిసేంతవరకు అందరూ సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏ గ్రూపులో అయితే అసభ్యకర పోస్టులు, మతపరమైన కామెంట్లు పెడతారో వారిపట్ల గ్రూప్ అడ్మిన్ లు తగు జాగ్రత్తలు తీసుకొని వెంటనే పెట్టినవారిని, ఆ పోస్టును డిలీట్ చేయడం మంచిది. అంతేకాకుండా నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్నందువల్ల ప్రజలందరూ ఎన్నికలు పూర్తయ్యేంతవరకు, సజావుగా సాగేందుకు చట్టానికి సహకరించాలి.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు

### నేడు ప్రధానిని ఆహ్వానించనున్న సిఎం రేవంత్

### వివిధ రాష్ట్రాల బాధ్యతలు మంత్రులకు అప్పగింత

**హైదరాబాద్,సూర్య ప్రతినిధి:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సుకు ప్రధానమంత్రి మోదీ సహా అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. దిల్లీ వెళ్తోన్న సీఎం రేవంత్‌రెడ్డి.. బుధవారం ఉదయం 11 గంటలకు ప్రధాని మోదీతో భేటీ కానున్నారు. 'తెలంగాణ రైజింగ్-2025' సదస్సుకు రావాలని ప్రధానిని ఆహ్వానించనున్నారు. అనంతరం పలువురు కేంద్రమంత్రులనూ సదస్సుకు ఆహ్వానించానున్నారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, మల్లికార్జున ఖర్గే సహా ఇతర కేంద్రమంత్రులను ఆహ్వానించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచన మేరకు పలువురు మంత్రులు గురువారం వివిధ రాష్ట్రాలకు వెళ్లి సీఎంలను ఆహ్వానించనున్నారు. రాష్ట్ర ఎంపీల బృందం.. దిల్లీ సీఎం, కేంద్రమంత్రులు, గవర్నర్లను ఆహ్వానించనుంది. ఈ మేరకు మంత్రులకు ఆహ్వాన బాధ్యతలను అప్పగించారు. ఇందులో భాగంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి - జమ్ముకశ్మీర్, గుజరాత్ రాష్ట్రాలకు వెళ్లి సిఎంలను ఆహ్వానిస్తారు. దామెదర్ రాజనర్సింహ - పంజాబ్, హరియాణాలకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి - ఆంధ్రప్రదేశ్ శ్రీధర్‌బాబు - కర్ణాటక, తమిళనాడు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి - ఉత్తర్‌ప్రదేశ్, పొన్నం ప్రభాకర్ - రాజస్థాన్ కొండా సురేఖ - ఛత్తీస్‌గఢ్, సీతక్క - పశ్చిమ బెంగాల్, తుమ్మల నాగేశ్వరరావు - మధ్యప్రదేశ్, జూపల్లి కృష్ణారావు - అస్సాం, వివేక్ - బిహార్, వాకిటి శ్రీహరి - ఒడిశా, అడ్లూరి లక్ష్మణ్ - హిమాచల్‌ప్రదేశ్, మహ్మద్ అజారుద్దీన్ -మహారాష్ట్ర సీఎంను ఆహ్వానించనున్నారు.

# పవన్ కళ్యాణ్ నరదిష్టి వ్యాఖ్యలు దుర్మార్గం

### పదిరోజులైనా మన మంత్రులకు సోయిలేదు

### మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్

**హైదరాబాద్,సూర్య ప్రతినిధి:** ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'నర దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రతిపక్ష నేతలతో పాటు కాంగ్రెస్ మంత్రులు మూకుమ్మడిగా దాడికి దిగారు. కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజుల తర్వాత స్పందించిన మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరని విమర్శించారు. కొందరు వాటర్‌లో నీళ్లు కలుపుకుని స్పృహ కోల్పోతున్నారని ఎద్దేవా చేశారు. మరికొందరు కమిషన్లు పంచుకునే పనిలో బిజీగా ఉన్నారని అన్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజులకు స్పందించడం హాస్యాస్పదమని జగదీశ్ రెడ్డి అన్నారు. ఒక ప్రాంతం, ఒక మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే వాటిని ఉపసంహరించుకోవాలని సూచించారు. ఉద్యమ సమయంలో తామెప్పుడూ ప్రాంతాలను దూషించలేదని తెలిపారు. అన్నదమ్ములుగా విడిపోయి వేర్వేరుగా కలిసి బతుకుదామని కేసీఆర్ ఆనాడే చెప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కేసీఆర్ నీడలో హైదరాబాద్‌లో ప్రశాంతంగా ఉన్నామని ఏపీ ప్రజలే చెప్పారని గుర్తుచేశారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవుపలికారు. పవన్ కల్యాణ్ సినిమాలను ఆపుతామని ఇక్కడి మంత్రి కామెడీగా మాట్లాడుతున్నారని కోమటిరెడ్డిని ఉద్దేశించి జగదీశ్ రెడ్డి విమర్శించారు. వాస్తవానికి అభిమానం వేరు.. రాజకీయం వేరు అని చెప్పారు. తమ అభిమాన హీరోగా ఎవరి సినిమాలనైనా ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. పది రోజుల తర్వాత కాంగ్రెస్ మంత్రులు స్పందించిన తీరు ఇద్దరిలో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టుందని విమర్శించారు. కండ్ల ముందు కృష్ణా నీళ్లు తీసుకెళ్తుంటే అప్పుడూ అలసత్వమే అని మండిపడ్డారు. నీళ్లు, కమిషన్లపై పెట్టిన దృష్టి అభివృద్ధిపై పెడితే మంచిదని సూచించారు. తాజాగా బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కూడా పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడుతూ.. పవన్ రాజకీయ ప్రయాణాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒంటరిగా గెలవలేని వ్యక్తి పవన్ కళ్యాణ్. సొంతగా ఎన్నికల్లో గెలవలేక, కమ్మ, కాపు సామాజిక వర్గాలను ఏకం చేసి సినిమాలో లాగా సమయానికి చంద్రబాబు వచ్చి కాపాడితే గెలిచి ఉప ముఖ్యమంత్రి అయ్యావు. అసలు తెలంగాణ మీద నీకెందుకు అంత ఏడుపు? తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్నావా? అంటూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా పవన్ వ్యాఖ్యలు ఉన్నాయని, వాటిని బీఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.

# పవన్ జీ క్షమాపణలు చెప్పండి



**హైదరాబాద్, ప్రభాత సూర్య ):** ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. కోనసీమ ప్రాంతంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ నాయకుల దిష్టి వల్ల ఈ ప్రాంతంలోని కొబ్బరి మొక్కలు ఎండిపోయాయంటూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తెలంగాణలోని రాజకీయ నాయకులు తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ తెలంగాణ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## త్వరితగతిన గ్లోబల్ సమ్మిట్ వేదిక పనులు

త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. . మరికొద్ది రోజుల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా.. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ఈ సమ్మిట్ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి డి.శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్షించారు. పలు దేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, అతిథులు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమ్మిట్ వేదిక వద్ద నుంచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన దిశానిర్దేశర చేశారు. డిసెంబర్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి.. 6వ తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని ఉన్నతాధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి భారీగా ప్రతినిధులు హైదరాబాద్ తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. అలాగే భద్రతను సైతం కట్టుదిట్టం చేస్తుంది. అందుకోసం డీజీపీ శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.

## మూగ బాలుడిపై వీధికుక్కల దాడి

### తీవ్ర గాయాలతో నీలోఫర్‌కు తరలింపు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** హైదరాబాద్‌లోని హయత్‌నగర్ శివగంగ కాలనీలో ఇంటి ముందు ఆడుకుంటున్న ఏడేండ్ల బాలుడిపై వీధి కుక్కలు దాడి చేశాయి. సుమారు 10 నుంచి 20 కుక్కలు ఎగబడటంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. శునకాల దాడిలో అతని చెవి ఊడిపోవడంతోపాటు తల, నడుము, వీపు భాగాల్లో తీవ్రగాయాలయ్యాయి. ప్రకాశం జిల్లాకు చెందిన తిరుపతిరావు, చంద్రకళ దంపతులు గత మూడేండ్లుగా శివగంగ కాలనీలో కిరాయికి ఉంటున్నారు. వారి కుమారుడు ప్రేమ్‌చంద్ పుట్టుకతో మూగవాడు. మంగళవారం ఉదయం తండ్రి మేస్త్రీ పనికి వెళ్లగా, తల్లి ఇంట్లో నీళ్లు పడుతున్నది. ఈ క్రమంలో ఇంటి బయట ఆడుకుంటున్న ప్రేమ్‌చంద్‌పై ఒక్కసారిగా కుక్కలు దాడి చేశాయి. గమనించిన స్థానికులు వాటిని తరిమేసి బాలుడిని రక్షించారు. అనంతరం అతడిని నల్లకుంట ఫీవర్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి నిలోఫర్‌కు పంపడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్నారు. కాగా, నగరంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేస్తున్నాయని, జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గద్వాల ఎస్సీ హాస్టల్‌లో దారుణం

### కలుషితాహారం తిని విద్యార్థులకు అస్వస్థత

**జోగులాంబ గద్వాల, ప్రభాత సూర్య:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మంగళవారం ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు.

## నగరంలో మళ్లీ ఐటి అధికారుల సోదాలు

**హైదరాబాద్, ప్రభాత సూర్య:** హైదరాబాద్ నగరంలో మళ్ళీ ఐటీ అధికారుల సోదాలు జరిగాయి. ఈ సారి వూడ్ బ్రిడ్జి హొటల్ పై అలాగే యజమాని ఇంటిలో కూడా సోదాలు జరిగాయి. ఇటీవల పిస్తా హౌస్, మెహెఫీల్, షా గౌస్ హొటల్లు, యజమానుల ఇల్లు, కార్యాలయాలల్లో ఐటీ అధికారులు తనిఖీలు చేసిన విషయం తెలిసిందే. మంగళవారం నాడు వూడ్ బ్రిడ్జి హొటల్ పై అలాగే యజమాని ఇంటిలో కూడా సోదాలు జరిగాయి. షా గౌస్, పిస్తా హౌస్, మెహెఫీల్ యాజమానులకు వుడ్ బ్రిడ్జి యజమానులకు ఉన్న సంబంధాలుపై ఐటీ అధికారులు ఆరా తీస్తున్నారు. బ్లాక్ మనీ తో పాటు పన్ను ఎగవేతకు పాల్పడిన వారిపై తనిఖీలు చేస్తున్నారు ఐటీ అధికారులు.

## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహన తనిఖీలు

### దొంగల మర్రి చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల:** సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.కొడిమ్యాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా బార్డర్ వద్ద ఏర్పాటు చేసిన దొంగల మర్రి చెక్‌పోస్ట్ ను ఎస్పీ గారు ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తునామని, నగదు, మద్యం, ఉచిత పంపిణీలు, ఇతర ప్రలోభాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున పోలీసులు అన్ని శాఖల సమన్వయంతో ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్‌ను కఠినంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు.“ఓటర్లను ప్రలోభ పెట్టే ఏ చర్యలకు కూడా ఎవరూ పాల్పడవద్దు అని ఎన్నికలకు సంబంధించి అక్రమంగా నగదు, మద్యం లేదా వస్తువులు తరలిస్తే, సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు.

## బిల్లులు అడిగినందుకు సర్పంచులను జైలు పాలు చేసిన కాంగ్రెస్ సర్కారు



**సిద్దిపేట, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ అభివృద్ధి పాలనను కోరుకుంటూ సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కుకునూరుపల్లి, గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల కీలక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గజ్వేల్ లో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీష్ రావు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ. అవ్వ తాతలకు నెలకు 4000 పెన్షన్ ఇస్తామని బాండ్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపారు. రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.. యాసంగి రైతుబంధు పడలేదు,2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా పూర్తి కాలేదు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను గోస పెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం.ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయింది. ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా? కొత్తవి దేవుడెరుగు, ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా నెలల తరబడి పెండింగ్ లో పెట్టి పేదల పెళ్లిళ్లకు సాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు ఆపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. బిల్లులు ఇవ్వాలని అడిగిన పాపానికి సర్పంచులను జైలు పాలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. సర్పంచుల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా, ప్రత్యేక అధికారుల పాలన తెచ్చి గ్రామాలను ఆగం చేశారు. గ్రామాల్లో ఖర్చులు భరించలేక పంచాయతీ కార్యదర్శులు లీవులు పెట్టి వెళ్ళిపోయే పరిస్థితి వచ్చింది. కనీసం స్ట్రీట్ లైట్స్ నిర్వహణ లేక గ్రామాలు చీకటిమయం అయిపోయాయి. పారిశుధ్యం పడకేసి విషజ్వరాలు విజృంభిస్తున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టైనా లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి, చిత్తు చిత్తుగా ఓడించాలి. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, మళ్ళీ మనకు మంచి రోజులు వస్తాయి, అందరి కష్టాలు తీరుతాయి.చేరికల వివరాలు: మాజీ ఎఫ్.డి.సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దేవి రవీందర్, గ్రామ అధ్యక్షుడు ఎక్కడ దేవి శ్రీశైలం ఆధ్వర్యంలో..కుకునూరు పల్లి మండలం రాయవరం గ్రామం కాంగ్రెస్ నుండి మాజీ ఉప సర్పంచ్ గుర్రం మహేందర్, కమ్మరి రవి, బీఎస్పీ మండల్ ప్రెసిడెంట్ బక్కోళ్ల కర్ణాకర్, విలేజ్ ప్రెసిడెంట్ ఎడబాట్ల రాజు, గుర్రం పరశురాములు, గ్రామ వైస్ ప్రెసిడెంట్ పెర్క రంగస్వామి, రాగం అనిల్, రసం కార్తీక్ తదితరులు చేరారు.గజ్వేల్ మండలం, దాతర్‌పల్లి సర్పంచ్ అభ్యర్థి తలారి స్వాతి స్వామి, అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, తోట గోపాలకృష్ణ, గూడూరు వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సుమన్, తలారి సత్యనారాయణ, తలారి సాయిబాబా ఆధ్వర్యంలో.. జూపల్లి మధు, వనం నరేష్, కంటే ప్రశాంత్, దుబ్బల రమేష్, దుబ్బల రాజు, దుబ్బల సిద్ధూ, జూపల్లి కృష్ణ తదితరులు చేరారు.

### గ్లోబల్ సమిట్ ఏర్పాట్లపై సిఎస్, రామకృష్ణరావు ఉన్నతాధికారులతో మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ఏర్పాట్లపై సిఎస్, రామకృష్ణరావు ఉన్నతాధికారులతో మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష నిర్వహించారు. గ్లోబల్ సమిట్ పనులను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి గురించి అధికారులు మంత్రికి వివరించారు. పనులు నెమ్మదిగా జరుగు తున్నాయని ఆర్అండ్ బి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అవసరమైతే 3 షిఫ్టుల్లో పని పూర్తి చేయాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు ఆదేశం ఇచ్చారు.

## ఇబ్రహీంపట్నం ఎంఆర్ఓ పై అగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వసంత

### నియోజకవర్గంలో తహసీల్దార్ పని తీరు మంచిగా లేదని కలెక్టర్ కు చెప్పిన వసంత

ఇబ్రహీంపట్నం ఎంఆర్ ఓ వెంకటేశ్వర్లు పని తీరు పై ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మైలవరం ప్రజా దర్బార్ కార్యక్రమంలో అయన తహసీల్దార్ పని తీరు పై కలెక్టర్ కు చెప్పారు. రాష్ట్ర స్థాయి గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు పై తాను 10 సార్లు చెప్పిన కూడా తహసీల్దార్ ఈ సమస్యను పరిస్కారం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బైకు దొంగ అరెస్టు

**హైదరాబాద్:** బైకు దొంగను మాదాపూర్ పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడి నుంచి 13 బైకులను స్వాధీనం చేసుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా తేలకపల్లి కి చెందిన కుమరయ్య (37) మాదాపూర్ లో తాళం వేయని బైకులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడేవాడు. సోమవారం మాదాపూర్ అయ్యప్ప సొసైటి లో వాహనాల తనిఖీలు చేస్తుండగా అనుమానం రావడంతో అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. నిందితుడిపై 13 కేసులు ఉన్నట్లు సమాచారం.

# పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

(మొదటి పేజీ తరువాయి)

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ ఎంపి రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. మరో ఎంపిప్రియాంక చతుర్వేది మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. ప్రజల గోప్యతను హరిస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోష్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు. విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికామ్ కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్య సింధియా కీలక ప్రకటన చేశారు. స్మార్ట్‌ఫోన్ యూజర్లు తమ మొబైల్ నుంచి సంచార్ సాథీ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పారు. ఆ యాప్ తప్పనిసరి కాదని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఇండియాలో స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే కంపెనీలకు ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్స్ శాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. కచ్చితంగా స్మార్ట్‌ఫోన్లలో ప్రభుత్వ సంబంధిత సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ చేసి ఉంచాలని పేర్కొన్నది. ఆ ఆదేశాలను విపక్షాలు తప్పుపడుతున్నాయి. సంచార్ సాథీ యాప్ వల్ల గోపత్యకు భంగం కలిగే అవకాశాలు ఉన్నట్లు విమర్శలు చెబుతున్నారు. భారత్‌లో విక్రయించే అన్ని మొబైళ్లలో ప్రభుత్వం రూపొందించిన సైబర్ సెక్యూరిటీ యాప్ సంచార్ సాథీని డిఫాల్ట్‌గా అందించాలని కేంద్రం మొబైల్ తయారీ సంస్థలను ఆదేశించింది. దీనిపై సోమవారం రాత్రి పీఐబీ ప్రెస్‌నోట్‌ను విడుదల చేసింది. ఈ ఆదేశాల అమలుకు 90 రోజుల గడువు ఇచ్చిన కేంద్రం.. దానికి సంబంధించి 120 రోజుల్లో నివేదిక ఇవ్వాలని ప్రెస్‌నోట్‌లో స్పష్టం చేసింది. దీనిపై విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తప్పనిసరి కాదని వెల్లడించింది. ఆ యాప్‌ను డిలీట్ చేసుకోవచ్చని చెప్పింది. అయితే దేశాన్ని నియంతృత్వం వైపు తీసుకెళ్తున్నారని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ దుయ్యబట్టారు. ఫోన్లపై నిఘానో, సంచార్ సాథీ యాప్ విషయమో కాదు.. అన్ని అంశాల్లో వారి వైఖరి అలాగే ఉందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది పెగాసస్ ప్లస్‌ప్లస్. బిగ్ బ్రదర్ మన

# జోడీ కుదిరిందా?

'ఆజాద్' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రేక్షకుల్ని అలరించింది రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ. ఈ చిత్రంతోనే సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ యువ కథానాయిక.. ఇప్పుడు తన తదుపరి సినిమా కోసం సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె, 'కిల్' ఫేమ్ లక్ష్యతో కలిసి ఓ చిత్రంలో నటిస్తుందట. దీనికి 'యాన్ యాక్షన్ హీరో' ఫేమ్ అనిరుధ్ అయ్యర్ దర్శకత్వం వహిస్తున్నట్లు సమాచారం. "ఓ సరికొత్త రొమాంటిక్ ప్రేమకథతో యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇంకా పేరు ఖరారు కానీ ఈ ప్రాజెక్టుతో తొలిసారి తెరను పంచుకోబోతున్న రాషా, లక్ష్య జోడీ ఆకట్టుకునేలా ఉంటుంద"ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఇటీవలే 'ది బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్' సిరీస్‌తో సందడి చేశారు లక్ష్య.





# అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సమంత పెళ్లి భోజనం.. అదే స్టైల్ ఫాలో అయిందిగా..!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు రెండో వివాహం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత కొద్ది రోజులుగా వీరి ప్రేమాయణంకి సంబంధించి అనేక వార్తలు నెట్టింట హల్‌చల్ చేస్తుండగా,ఎట్టకేలకి సమంత వీటికి ఫులిస్టాప్ పెట్టింది. డిసెంబర్ 1న సమంత తన ప్రియుడు రాజ్‌ని వివాహం చేసుకొని పెళ్లికి సంబంధించిన ఫొటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది.ఇవి నెట్టింట వైరల్ అయ్యాయి. ఇక సమంత స్నేహితురాలు శిల్పా రెడ్డి ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఫోటోలు కూడా ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. షేర్ చేసిన వెంటనే ఈ ఫొటోలు వేల సంఖ్యలో లైక్స్, షేర్స్‌ను రాబట్టాయి. వైరల్ అవుతున్న ఫోటోలలో, సమంత-రాజ్ ఒకరినొకరు ప్రేమగా చూసుకుంటూ చిరునవ్వులు పంచుకుంటున్న దృశ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మరో ఫోటోలో సమంత, రాజ్ వైపు ప్రేమగా చూస్తూ ఉండగా, ఆ ఎమోషనల్ మూమెంట్ నెటిజన్లను ఆకట్టుకుంది. వీరి కెమిస్ట్రీ చూస్తే ఆదర్శ జంటలా ఉందంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. శిల్పా రెడ్డి షేర్ చేసిన మరో ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అది సమంత-రాజ్ వివాహ భోజనం. మెనూలో దాల్, వెజిటేబుల్ ఫ్రై, వడ మరియు ఇతర సౌత్ ఇండియన్ ఇంటి వంటకాలు మాత్రమే ఉన్నాయి. చాలా సింపుల్‌గా ఉన్న ప్లేట్ చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. భోజనం చాలా సాదాసీదాగా, ఇంటి స్టైల్లో ఉండటంతో.. అభిమానులు, నెటిజన్లు సమంతపై ప్రశంసలు కురిపిస్తున్నారు . అంత పెద్ద స్టార్ అయినప్పటికీ, పెళ్లి భోజనాన్ని కూడా ఇంత సింపుల్‌గా, సాంప్రదాయబద్ధంగా ప్లాన్ చేయడం సమంత వ్యక్తిత్వానికి నిదర్శనం అని కామెంట్ చేస్తున్నారు. ఆమె పెళ్లి భోజనం.. ఆమె వ్యక్తిత్వంలా సింపుల్‌గా.. ప్యూర్‌గా ఉందంటూ నెటిజన్స్ ప్రశంసిస్తున్నారు.కాగా, సమంత-రాజ్ పరిచయం 2021లో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' షూటింగ్ సమయంలో మొదలైంది. మొదట స్నేహంగా ఉన్న ఈ బంధం, కాలక్రమేణా ప్రేమగా మారింది. మొన్నటి వరకు వీరిద్దరూ తమ రిలేషన్‌ను చాలా ప్రైవేట్‌గా ఉంచారు. సెప్టెంబర్‌లో సమంత షేర్ చేసిన 'లవ్' పోస్టుతో అభిమానుల్లో సందేహాలు పెరిగినప్పటికీ, ఇప్పుడు ఈ పెళ్లితో ఆ ఊహాగానాలకు ముగింపు పలికారు. ఈశా ఆశ్రమంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వివాహం తర్వాత, సమంత ఎప్పుడు మీడియా ముందుకు వస్తుందా?, ఏదైనా సందేశం ఇస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. అంతవరకు ఈ ఇన్‌సైడ్ ఫోటోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతూ ఉన్నాయి.

# సుశాంత్ సింగ్ ప్రియురాలికి ఇన్నాళ్లకు విముక్తి



ఐదేళ్ల క్రితం లాక్‌డౌన్ టైంలో బాలీవుడ్ హీరో సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. అయితే ఈ విషయమై అప్పట్లో ఇతడి మాజీ ప్రియురాలు రియా చక్రవర్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. తర్వాత కోర్టు, కేసులు అంటూ ఆ కేసు చాన్నాళ్ల పాటు సాగుతూనే వచ్చింది. అయితే ఇన్నాళ్లకు ఈమెకు కొంతమేర విముక్తి దొరికినట్లు తెలుస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత పాస్‌పోర్ట్ తన చేతికి తిరిగొచ్చిందని రియా చక్రవర్తి ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. ఈ క్రమంలోనే తోటినటీనటులు కంగ్రాట్స్ చెబుతున్నారు. గత ఐదేళ్లుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని కొన్నాళ్ల క్రితం ఓ ఇంటర్వ్యూలో రియానే స్వయంగా చెప్పింది. వ్యక్తిగత జీవితంలోనూ ఎన్నో విషయాల్లో రాజీ పడాల్సి వచ్చిందని కూడా ఆవేదన వ్యక్తం చేసింది. సుశాంత్ సింగ్ కేసు విచారణ సమయంలో రియాకు విదేశీ ప్రయాణానికి అనుమతి ఇవ్వలేదు. పాస్‌పోర్ట్‌ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు ఇన్నాళ్లకు తిరిగిచ్చేయడంతో రియా ఆనందగానికి హద్దుల్లేకుండా పోయింది. పశ్చిమ బెంగాల్‌కి చెందిన రియా చక్రవర్తి.. 'తూనీగ తూనీగ' అనే తెలుగు సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైంది. తర్వాత పూర్తిగా హిందీకే పరిమితమైంది. మొత్తంగా ఏడెనిమిది చిత్రాల్లో మాత్రమే నటించింది. ఎప్పుడైతే సుశాంత్ సింగ్ చనిపోయాడో అప్పటినుంచి ఈమెకు సినిమా అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. ఇప్పుడు కొంతమేర క్లియర్ కావడంతో మళ్లీ సినిమా ఛాన్సులు వస్తాయేమో చూడాలి.

# నిమా చూస్తే ఆ సీన్ ఎందుకుందో అర్థమవుతుంది

ఒకప్పుడు అంటే తెలుగు సినిమాల్లో ముద్దు సన్నివేశాలు అంటే వామ్మో అన్నట్లు చూసేవారు. కానీ గత కొన్నేళ్లలో మాత్రం ఈ విషయం చాలా సాధారణమైపోయింది. ప్రేక్షకులు కూడా ముద్దు సన్నివేశాల్ని సాధారణంగానే తీసుకుంటున్నారు. ఒకవేళ హీరోయిన్లని ఈ సీన్స్ గురించి అడిగితే స్క్రిప్ట్ డిమాండ్ చేసింది అనే మాట అంటారు. అయితే అది ఇప్పుడు పెద్ద జోక్ అయిపోయింది అని హీరోయిన్ కోమలి ప్రసాద్ అంటోంది. రౌడీ బాయ్స్, హిట్ 2, హిట్ 3 సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న కోమలి.. స్వతహాగా తెలుగమ్మాయి. సహాయ పాత్రలు చేస్తూ వచ్చిన ఈమె.. ఇప్పుడు హీరోయిన్‌గా 'శశివదనే' అనే మూవీ చేసింది. అక్టోబరు 10న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రెస్ మీట్ పెట్టగా ట్రైలర్ చూపించిన లిప్ కిస్ గురించి కోమలి మాట్లాడింది. 'ఈ రోజుల్లో ముద్దు సన్నివేశంలో స్క్రిప్ట్ డిమాండ్ మేరకు నటించానని అనడం పెద్ద జోక్ అయిపోయింది. కానీ మా సినిమాలో ఈ సన్నివేశానికి బ్యాక్ స్టోరీ ఉంటుంది. నేను చేసిన శశి అనే అమ్మాయి పాత్ర.. అసలు ఏడుస్తూ రాఘవని ఎందుకు ముద్దు పెట్టుకోవాల్సి వచ్చిందనేది మూవీ చూస్తే అర్థమవుతుంది. అలా అని ఇదేదో కావాలని ఇరికించింది అయితే కాదు' అని కోమలి ప్రసాద్ చెప్పుకొచ్చింది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.